క్లుప్తంగా

ఉపాధి పనుల పరిశీలన



మస్టర్లను పరిశీలిస్తున్న ఎంపీడీఓ త్రివిక్రమరావు

కొత్తూరు: మండలంలోని గొట్టిపల్లి గిరిజన గ్రామానికి చెందిన పలువురు రైతుల జీడితోటలో చేపట్టుతున్న ఉపాధి పనులను ఎంపీడీఓ త్రివిక్రమరావు మంగళవారం పరిశీలించారు. రైతులకు ఉపయోగపడేలా పనులు చేయాలన్నారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలన్నారు. ఎండలు తీవ్రంగా ఉన్నందున ఉదయం ఆరు గంటలకే పనులకు హాజరుకావాలన్నారు.

స్ట్రాంగ్ రూమ్ పరిశీలన



స్ట్రాంగ్ రూమ్ వివరాలను అడిగి తెలుసుకుంటున్న టెక్కలి డీఎస్పీ బాలచంద్రా రెడ్డి

పాతపట్నం: స్థానిక మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసే స్ట్రాంగ్ రూమ్‌ను టెక్కలి డీఎస్పీ డి.బాలచంద్రారెడ్డి మంగళవారం పరిశీలించారు. స్ట్రాంగ్ రూమ్ వద్ద ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరు, గార్డ్ సిబ్బంది విధులు, ఇతర భద్రతా ఏర్పాట్లను ఎస్ఐ మహమ్మద్ యాసీన్‌ను అడిగి తెలుసుకున్నారు. అంతకు ముందు ఏఆర్వో ప్రసాదరావు స్ట్రాంగ్ రూమ్‌లో ఈవీఎంలు, వీవీ పాడ్‌లు, టెబుళ్ల ఏర్పాట్లను పరిశీలించారు. డీటీ ప్రసాదరావు, మండల సర్వేయర్ రామగణపతి ఉన్నారు.

ప్రజోపయోగ పనులకు ప్రాధాన్యం

హిరమండలం: ఉపాధి హామీ పథకంలో ప్రజోపయోగ పనులకు ప్రాధాన్యం ఇవ్వాలని డ్వామా పీడీ చిట్టిబాబు అన్నారు. హిరమండలంలో పాతపట్నం, కొత్తూరు, ఎల్ఎన్‌పేట, సరుబుజ్జిలి, బూర్జ మండలాలకు చెందిన ఉపాధి సిబ్బందితో మంగళవారం సమీక్షించారు. వేసవి దృష్ట్యా పని ప్రదేశాల వద్ద తాగు నీరు, నీడ సదుపాయం కల్పించాలన్నారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న నేపథ్యంలో నియమావళిని కచ్చితంగా పాటించాలన్నారు. రాజకీయ కార్యకలాపాలకు సిబ్బంది దూరంగా ఉండాలన్నారు. లక్ష్యం మేరకు వేతనదారులకు పనులు కల్పించాలన్నారు. ఐదు మండలాల సిబ్బంది పాల్గొన్నారు.

ఆకట్టుకున్న బాలరాముని చిత్రం



ఆమదాలవలస: శ్రీరామనవమి సందర్భంగా ఆమదాలవలసకు చెందిన కవి కె.వి.రాజారావు మాస్టారు రామాయణం కావ్యంలో గల 44 పాత్రల పేర్లతో బాలరాముని చిత్రాన్ని మంగళవారం గీశారు. ఈ చిత్రం చూపరులను ఆకట్టుకుంటోంది.

నేటినుంచి శ్రీరామనవమి వేడుకలు

పాతపట్నం: మండలంలోని సరాలి, తామర, తెంబూరు, పెద్దసరియాపల్లి, పాతపట్నంతో పాటు తదితర గ్రామాల్లో కోదండరామ స్వామి, అభయాంజనేయ స్వామి ఆలయాల్లో ఈ నెల 17వ తేదీ నుంచి శ్రీరామనవమి వేడుకలు నిర్వహించనున్నారు. ఈ మేరకు ఆయా ఆలయాల కమిటీ సభ్యులు మంగళవారం తెలిపారు. ఆయా గ్రామాల్లో మూడు రోజులపాటు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

361 మందికి వైద్య సేవలు



రక్త పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

బూర్జ: ఆరోగ్య సురక్ష పథకం ద్వారా 361 మంది రోగులకు సేవలు అందజేయడం జరిగిందని బూర్జ పీహెచ్‌సీ వైద్యులు ఐ.పావని అన్నారు. మండలంలోని అల్లెన గ్రామ సచివాలయంలో మంగళవారం ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని బూర్జ పీహెచ్‌సీ వైద్యుల ఆధ్వర్యంలో నిర్వహించారు. రోగులకు తనిఖీలు నిర్వహించి, ఉచితంగా మందులు అందజేశారు. వేసవిని దృష్టితో పెట్టుకొని ప్రజలు వడగాల్పులకు గురికాకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. పీహెచ్‌సీ సిబ్బంది గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి తనిఖీలు నిర్వహించారు. స్పెషలిస్టు వైద్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



నరసన్నపేట: సౌభాగ్యలక్ష్మీనగర్‌లో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే కృష్ణదాస్, కోడలు ధర్మాన గ్రీష్మ



పోలాకి: ఎమ్మెల్యే కృష్ణదాస్ తరఫున ప్రచారం చేస్తున్న డీసీసీబీ చైర్మన్ కరిమి రాజేశ్వరరావు



ఎల్.ఎన్.పేట: చిన్నకొల్లివలస పునరావాస కాలనీలో ఉపాధి వేతనదారులకు అవగాహన కల్పిస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

అభివృద్ధి చేశాం.. ఆదరించండి

- స్పీకర్ తమ్మినేని సీతారాం, ఎమ్మెల్యేలు ధర్మాన కృష్ణదాస్, రెడ్డి శాంతి
- ఎన్నికల ప్రచారానికి విశేష స్పందన

సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందించారని స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. ఆమదాలవలస మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డు డాబాల వారి వీధి, కుసుమంచి వారి వీధి, మార్కెట్ వీధిలో మంగళవారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఎన్నికల తరువాత తెలుగుదేశం పార్టీ కనుమరుగైపోతుందన్నారు. పొందూరు మండలం బొడ్డేపల్లి గ్రామంలో స్పీకర్ తమ్మినేని సీతారాం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. తనకు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఇంటింటికీ వెళ్లి కోరారు. నరసన్నపేటలోని శ్రీదేవినగర్, సౌభాగ్యలక్ష్మీనగర్, సాయి నగర్, శ్రీనివాసనగర్‌లతోపాటు మండలంలోని మడపాం, కొత్తపేట, బుచ్చిపేటల్లో నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ప్రజలకు కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా నరసన్నపేటలోని పెద్దపేట వద్ద ఉన్న నూకాంబికా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. పోలాకి మండలంలోని ధీర్ఘాశి గ్రామంలో ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్, డీసీసీబీ చైర్మన్ కరిమి రాజేశ్వరరావు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కుమారులు ధర్మాన కృష్ణచైతన్య, రామలింగంనాయుడులతో కలిసి ఇంటింటికీ వెళ్లి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని అభ్యర్థించారు. ఎల్.ఎన్.పేట మండలంలోని పెద్దకొల్లివలస, స్కాట్‌పేట, చిన్న కొల్లివలస, కొమ్మువలస గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి హామీ పథకం పని ప్రదేశాల్లో పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించిన సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి అండగా నిలవాలని పిలుపునిచ్చారు. హిరమండలం మండలంలోని సత్యజగన్నాథపురం గిరిజన గ్రామంలో ఎమ్మెల్యే రెడ్డి శాంతి ఎన్నికల ప్రచారం చేపట్టారు. కొత్తూరు మండలంలోని ఎన్ఎన్ కాలనీలో పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి కుమారుడు ఓం శ్రీకృష్ణ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆమదాలవలస మండలంలోని తాళ్లవలస, మందాడి, ఈసర్లపేట గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ తరఫున ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న తమ్మినేని సీతారాంను అత్యధిక మెజార్టీలో గెలిపించాలని కోరారు. ఇంటింటికీ వెళ్లి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని అభ్యర్థించారు.

– సాక్షి నెట్‌వర్క్



ఆమదాలవలస: ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం



నరసన్నపేట: పెద్దపేట కూడలి వద్ద ఉన్న నూకాంబికా అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్



ఆమదాలవలస: షాపింగ్ మాల్‌లో కరపత్రం అందజేస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం



పొందూరు: బొడ్డేపల్లిలో స్పీకర్ తమ్మినేని సీతారాంకు హారతులిస్తున్న మహిళలు



ఆమదాలవలస రూరల్: తాళ్లవలసలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న చిరంజీవినాగ్



నరసన్నపేట: మడపాంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న పోలాకి జెడ్పీటీసీ సభ్యుడు ధర్మాన కృష్ణచైతన్య



కొత్తూరు: నేతాజీనగర్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న రెడ్డి ఓంశ్రీకృష్ణ



పొందూరు: బొడ్డేపల్లిలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం



నరసన్నపేట: పెద్దపేట కూడలి సమీపంలో కరపత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్



పొందూరు: బొడ్డేపల్లిలో కరత్రాలు అందజేస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం



హిరమండలం: సత్యజగన్నాథపురంలో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి



పొందూరు: బొడ్డేపల్లిలో ఓటర్లకు అభివాదం చేస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం

అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న ఫైర్ సిబ్బంది

ఆమదాలవలస: అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన ఉండాలని ఆమదాలవలస అగ్నిమాపక అధికారి చక్రధరరావు సూచించారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా మంగళవారం పట్టణ శివారులో గల శ్రీవాణి విద్యానికేతన్ హైస్కూల్‌లో విద్యార్థులకు పలు రకాల అగ్ని ప్రమాద ఘటనలపై అవగాహన కల్పించారు. లైఫ్ జాకెట్ల వినియోగంపై, అగ్ని ప్రమాదాలు జరిగేటప్పుడు తీసుకోవాల్సిన నివారణా చర్యలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అగ్ని ప్రమాదాలు, భూకంపాలు, గ్యాస్ లీకేజీ ప్రమాదాలు జరిగినప్పుడు ఆత్మ రక్షణ కోసం విద్యార్థులు ధైర్యంగా ముందుకువచ్చి ఎదుర్కోవాలన్నారు. వాటి పట్ల ప్రాక్టికల్‌గా అవగాహన కల్పించారు.

శ్రీవాణి విద్యానికేతన్ డైరెక్టర్ బి.వెంకటేశ్వర్లు, కరస్పాండెంట్ బి.నారాయణమూర్తి, ప్రధానోపాధ్యాయులు బి.సంపత్ కుమార్, ఉపాధ్యాయులు, అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

కుంకుమార్చనలు

ఆమదాలవలస రూరల్: మండలంలో పొన్నాంపేట గ్రామంలో కోదండరాముని మందిరం వద్ద నిర్వహిస్తున్న శ్రీరామనవమి ఉత్సవాల్లో భాగంగా లలితా సహస్రనామ, కుంకుమార్చన పూజలు మంగళవారం నిర్వహించారు. వేద పండితులు మురపాక ప్రకాశ్ శర్మ ఆధ్వర్యంలో మహిళలు అమ్మవారికి ప్రత్యేక అలంకరణలు చేశారు. అనంతరం సీతారాముల వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవాలను నాలుగు రోజులపాటు ఎంతో ఘనంగా నిర్వహిస్తామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. పూజల్లో మహిళలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

అభయాంజనేయునికి ప్రత్యేక అలంకరణ

సారవకోట: మండలంలోని బుడితి గ్రామంలోని అభయాంజనేయ స్వామి ఆలయంలో స్వామి వారిని మంగళవారం పంచముఖ ఆంజనేయునిగా అలంకరించారు. ఇక్కడ ఉగాది నాటి నుంచి జరుగుతున్న శ్రీరామనవమి ఉత్సవాల్లో భాగంగా స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించి అభిషేకాలు, కుంకుమార్చనలు చేశారు. బుధవారం శ్రీరామ నవమి పురస్కరించుకుని ఆలయ ప్రాంగణంలో సీతారాముల ఉత్సవ మూర్తులకు కల్యాణం నిర్వహించనున్నట్లు అర్చకులు రామానుజాచార్యులు తెలిపారు.



సారవకోట: పంచముఖ ఆంజనేయస్వామిగా అలంకరణ



ఆమదాలవలస రూరల్: పొన్నాంపేటలో రామమందిరం వద్ద కుంకుమ పూజలు చేస్తున్న మహిళలు

విద్యార్థులకు నైపుణ్య పరీక్షలు



నరసన్నపేట: బొరిగివలసలో శ్లాష్ పరీక్షను పర్యవేక్షిస్తున్న ఎంఈఓ

హిరమండలం: నాలుగో తరగతి విద్యార్థులకు మంగళవారం నైపుణ్య పరీక్షలు నిర్వహించారు. శ్లాస్ సర్వే పేరిట విద్యార్థుల్లో ఉన్న నైపుణ్యం తెలుసుకునేందుకు ఈ పరీక్షలు నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం అన్ని పాఠశాలల్లో వార్షిక పరీక్షలు జరుగుతున్న సంగతి తెలిసిందే. అందులో భాగంగా అదనంగా ఈ శ్లాస్ పరీక్షలు నిర్వహించారు. మండలంలోని కార్మెల్ పాఠశాలలో జరుగుతున్న పరీక్షల తీరును ఎంఈఓ రాంబాబు మంగళవారం పరిశీలించారు. విద్యార్థుల్లో ఉన్న ప్రతిభ, నైపుణ్యం తెలుసుకునేందుకు ఈ పరీక్ష దోహదపడుతుందన్నారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేకంగా దృష్టి సారించవచ్చన్నారు. ఆయన వెంట ఉపాధ్యాయులు ఉన్నారు.

నరసన్నపేట: మండలంలోని నాలుగు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు బోధనా సామర్థ్యంపై అవగాహన (శ్లాష్) పరీక్షలు విద్యాశాఖ ఆదేశాల మేరకు మంగళవారం సజావుగా నిర్వహించినట్లు ఎంఈఓ యు.శాంతారావు తెలిపారు. బొరిగివలస, దేశవానిపేట, సత్యవరం, నరసన్నపేట బోర్డు స్కూళ్లల్లో ప్రాథమిక దశకు చెందిన 4, 6, 8వ తరగతి విద్యార్థులకు ఈ పరీక్ష నిర్వహించామన్నారు. దీంట్లో 117 మంది విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు.

కొనసాగుతున్న వలంటీర్ల రాజీనామా



జలుమూరు: రాజీనామా పత్రాలతో తిమడాం వలంటీర్లు

జలుమూరు: వలంటీర్ల రాజీనామా పర్వం కొనసాగుతోంది. తిమడాంలో ఏడుగురు, దొంపాకలలో ముగ్గురు వలంటీర్లు మంగళవారం రాజీనామా చేశారు. ఆయా సచివాలయ కార్యదర్శులకు రాజీనామా పత్రాలు అందజేశారు. పాగోడు సచివాలయ పరిధి చెన్నయవలసలో ముగ్గురు రాజీనామా చేశారు. రానున్న ఎన్నికల్లో జగనన్నను ముఖ్యమంత్రి చేయడంతోపాటు నరసన్నపేటలో ధర్మాన కృష్ణదాస్‌ను ఎమ్మెల్యేగా గెలిపించుకుంటామని తెలిపారు.

సారవకోట: మండలంలోని కేశవలస, పెద్దలంబ, రామకృష్ణాపురం పంచాయతీలకు చెందిన 8 మంది వలంటీర్లు రాజీనామా చేశారు. వాండ్రాయి పంచాయతీ నుంచి 11 మంది వలంటీర్లు తమ రాజీనామా పత్రాలను ఎంపీడీఓకు అందజేశారు.

పాతపట్నం: మండలంలోని సింగుపురం గ్రామ సచివాలయంలో పనిచేస్తున్న ఆరుగురు వలంటీర్లు మంగళవారం రాజీనామా చేశారు. రాజీనామా పత్రాలను పంచాయతీ సెక్రటరీ బండి శిమ్మయ్యకు అందజేశారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎంను చేసేందుకు సైనికుల్లా పనిచేస్తామన్నారు.

బూర్జ: మండలంలోని పాలవలసలో 17 మంది, గుత్తావల్లిలో నలుగురు వలంటీర్లు రాజీనామా చేశారు. రాజీనామా పత్రాలను పంచాయతీ కార్యదర్శులకు అందజేశారు.

క్షేత్రస్థాయిలో పర్యటించాలి

సరుబుజ్జిలి: వైద్య సిబ్బంది గ్రామాల్లో ప్రతీరోజు పర్యటించి ప్రజల ఆరోగ్య స్థితిగతులు తెలుసుకోవాలని వైద్యాధికారి సంతోష్‌కుమార్ తెలిపారు. మండలంలోని పాతపాడు, అగ్రహారం, వ్యాసులుపేట గ్రామాల్లో మంగళవారం పర్యటించారు. సీజనల్ వ్యాధులు వ్యాపించే ప్రమాదముందన్నారు.

హెడ్ పోస్టాఫీస్‌లో ఆధార్ సేవలు

ఆమదాలవలస: పట్టణంలోని హెడ్ పోస్టాఫీస్‌లో ఆధార్ నవీకరణ, నూతన ఆధార్ నమోదు ప్రక్రియ సేవలు పూర్తిస్థాయిలో పునరుద్ధరించడం జరిగిందని హెడ్ పోస్ట్ మాస్టర్ జి.ఉమాశంకర్ గుప్తా మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సేవలను వినియోగదారులు ఉపయోగించుకోవాల్సిందిగా కోరారు. పోస్ట్ ఆఫీస్‌లో అయోధ్య రామ మందిరంపై విడుదలైన ఫిలాటెలీ సావనీర్ వెల రూ.500 అని, అవి అమ్మకానికి సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. అధిక వడ్డీ, అధిక భద్రత అందించే పోస్టాఫీస్ సేవింగ్స్ పథకాల్లో పెట్టుబడి పెట్టి లాభాలు పొందాలని కోరారు. మహిళలకు, చిన్నారులకు, ఆడపిల్లలకు సీనియర్ సిటిజన్లకు అధిక వడ్డీ ఇచ్చే పథకాలను వినియోగించుకోవాలని కోరారు.

విద్యార్థినికి అభినందన



హిమశ్రీని అభినందిస్తున్న అధ్యాపకులు

సరుబుజ్జిలి: ప్రభుత్వ విద్యను సద్వినియోగం చేసుకోవడం వల్ల అనేక ప్రయోజనాలు ఉంటాయని ఎంఈఓలు డి.బాలరాజు, కె.శ్రీనివాసరావు తెలిపారు. గోనెపాడు ప్రాథమిక పాఠశాలకు చెందిన 5వ తరగతి విద్యార్థిని సీపాన హిమశ్రీ వెన్నెలవలస జవహర్ నవోదయ విద్యాలయం 6వ తరగతి ప్రవేశానికి ఎంపికైంది. పాఠశాల ఆవరణలో మంగళవారం అభినందన సమావేశం నిర్వహించారు. హెచ్ఎం లక్ష్మీప్రసాద్, అధ్యాపకులు పాల్గొన్నారు.